


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




సంపుటి - 04 సంచిక - 266 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 26 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-

## మూసీ పునరుజ్జీవం..

# బాపూ ఘాట్ అభివృద్ధి





- హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి
- సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్ అక్షర విజేత, మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ

# కెనడా వెళ్లే విద్యార్థులు జాగ్రత్త!

- డిప్రెషన్‌లోకి వెళ్లి ఆత్మహత్యలు
- భారత రాయబారి సంజయ్‌వర్మ



2 లో..

న్యూఢిల్లీ: అక్షర విజేత,

ఉన్నత చదువులు చదివేసి, పెద్ద ఉద్యోగాలు చేసేసి జీవితంలో స్థిరపడిపోవాలన్న ఆశతో కెనడా వెళ్లాలనుకునే వారికి ఇది హెచ్చరిక. లక్షలకు లక్షలు ఖర్చు చేసి కెనడా వెళ్లి.. నాణ్యతలేని కాలేజీల్లో చదివి ఉద్యోగాలు దొరక్క డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి ఆత్మహత్య చేసుకున్న




అక్షర విజేత వరంగల్

వరంగల్ జిల్లాలో పత్తి రైతులు ఆందోళన బాటపట్టారు. ఆరుగాలం శ్రమించి పంటలు గిట్టుబాటు ధరలు కల్పించడంలేదని కడుపు మండిన రైతన్నలు ఉద్యమ బాట పట్టారు. పత్తి ధర తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధర తగ్గిందని రైతులు ఆందోళనకు దిగారు. మార్కెట్‌లోని ఖరీదుదారులు పత్తికి తక్కువ ధర నిర్ణయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. మార్కెట్ కార్యదర్శి నిర్మల రైతు సంఘాల ప్రతినిధులు, ఖరీదుదారులతో చర్చలు జరుపుతున్నారు.

## బీరు బాటిల్‌లో

# బల్లి అవశేషాలు

- సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి




2 లో..

## నగరంలో మరోసారి

# భారీగా డ్రగ్స్ పట్టివేత

- రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం
- బెంగళూరు, గోవా నుంచి మాదకద్రవ్యాల సరఫరా
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడి






2 లో..

అక్షర విజేత హైదరాబాద్,

భాగ్యనగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. అలాగే ఇంటర్నేషనల్ ఫడ్లర్, అంతర్రాష్ట్ర ఫడ్లర్‌ను కూడా పోలీసులు

# పద్మశ్రీ కనకరాజు ఇక లేరు

- అనారోగ్యంతో నృత్య గురువు కన్నుమూత
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,
- సీఎం రేవంత్ సంతాపం
- ఆదివాసీ సంస్కృతి సేవలకు 2021లో పద్మశ్రీ

2 లో..



హైదరాబాద్ అక్షర విజేత,

ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గుస్సాడీ నృత్య ప్రదర్శన లు ఇచ్చి తమ జాతికే వన్నె తెచ్చిన పద్మశ్రీ కనకరాజు శుక్రవారం అనారోగ్యంతో కన్నుమూశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయికి చెందిన కనకరాజు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబ సభ్యులు వివిధ

# మరో 1500 కోట్ల అప్పు!

## - ఇప్పటికే కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన రుణం 74,618 కోట్లు

హైదరాబాద్ అక్షర విజేత,

రాష్ట్ర ప్రభుత్వం ఆర్బీఐ వద్ద మరో రూ.1,500 కోట్ల అప్పుగా తీసుకుంటున్నది. ఈ రుణాన్ని ఆర్బీఐ ఈ నెల 29న విడుదల చేయనున్నది. గత సెప్టెంబర్‌లో మూడు దఫాలుగా రూ.4,500 కోట్ల రుణం పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అక్టోబర్ ఒకటో తేదీన రూ.2,000 కోట్ల అప్పు తీసుకున్నది. ఇప్పుడు తాజాగా మరో రూ.1,500 కోట్లు అప్పు పొందనున్నది. ప్రతి నెలా రూ.5 వేల కోట్ల నుంచి రూ.6 వేల కోట్ల విలువైన బాండ్ల వేలం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వుబ్యాంకు నుంచి అప్పు తీసుకుంటున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకు ఆర్బీఐ నుంచే 49,618 కోట్లు,. గ్యారెం టీలు ఇచ్చి రూ.25 వేల కోట్ల వరకు సేకరించింది. ఇప్పటివరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.74,618 కోట్ల అప్పు చేసింది.



## ప్రపంచ సమస్యగా

# ఉద్యోగ కల్పన

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

వాషింగ్టన్, అక్షర విజేత

ఉద్యోగాల కల్పన అనేది అత్యవసరమైన ప్రపంచ సమస్యగా మారుతున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



### మూసీ పునరుజ్జీవం..

## బాపూ ఘాట్ అభివృద్ధి

సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరఫున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు.కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## కెనడా వెళ్లే విద్యార్థులు జాగ్రత్త!

వారు ఎందరో ఉన్నారట. భారతీయ రాయబారి స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. తన హయాంలో వారానికి ఇద్దరు విద్యార్థులను బాడీ బ్యాగుల్లో భారత్ పంపిన సందర్భాలు ఉన్నాయని 2022 నుంచి కెనడాలో భారత రాయబారిగా పనిచేసిన సంజయ్‌వర్మ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.జీవితంలో వైఫల్యం చెందిన విద్యార్థులు కుటుంబ సభ్యులకు ఆ బాధను చెప్పుకోవడం మాని ఆత్మహత్యలు ఎంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖలిస్థానీ వివాదంతో భారత్–కెనడా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతినడంతో ఈ నెల మొదట్లోనే ఆయన తిరిగి భారత్‌కు చేరుకున్నారు. భారత్–కెనడా మధ్య సంబంధాలు బాగున్నా సరే తమ పిల్లలను అక్కడికి పంపేందుకు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని తల్లిదండ్రులకు వర్మ సలహా ఇచ్చారు. 'భవిష్యత్తు గురించి ఎన్నో కలలు కంటూ అక్కడికి వెళ్తారు. కానీ, బాడీ బ్యాగుల్లో తిరిగి ఇక్కడికొస్తున్నారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులు అక్కడ కొన్నిసార్లు ఇరుకైన డార్మిటరీల్లో ఉంటున్నారని, కొన్నిసార్లు ఒక చిన్న రూములో 8 మంది నిద్రిస్తున్నారని తెలిపారు. కష్టపడి చదివి ఇంజినీరింగ్ పూర్తిచేశాక ఇంజినీర్‌గా మంచి ఉద్యోగం చేస్తాడని అనుకుంటామని, కానీ అక్కడ అతడిని ఓ క్యాబ్ డ్రైవర్‌గా, ఓ షాప్‌లో చాయ్ సమోసా అమ్ముకునే వ్యక్తిగా చూస్తామని చెప్పారు. ఆగస్టులో ప్రభుత్వం పార్లమెంటులో విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ ఏడాది 4.27 లక్షల మంది భారతీయ విద్యార్థులు కెనడాలో విద్యనభ్యసిస్తున్నారు.

## ప్రపంచ సమస్యగా ఉద్యోగ కల్పన

పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆమె గురువారం ప్రపంచ బ్యాంకు నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కొనసాగుతున్న ఆర్థిక ఎదురుగాలులు, సాంకేతికంగా సంభవిస్తున్న పెను మార్పులు జాబ్ మార్కెట్‌లో యువతకు అవసరమైన నైపుణ్యాలను మార్చేశాయని ఆమె పేర్కొన్నారు.గతంలో హరిత ఉద్యోగాలు, ఏఐతో ఉద్యోగాల ప్రభావం వంటి అంశాలపై ప్రపంచ బ్యాంకు అనేక అధ్యయనాలు చేసిందని ఆమె గుర్తు చేశారు. కొత్తగా వస్తున్న ధోరణుల ప్రభావం ఉద్యోగ కల్పన, ఉద్యోగాల కోతపై ఎలా ఉంటుందో గుర్తించేందుకు మరింత సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు, సరైన నైపుణ్యాలు అందించేందుకు గానూ డిమాండ్ ఉన్న నైపుణ్యాలను గుర్తించేందుకు వివిధ దేశాలతో ప్రపంచ బ్యాంకు కలిసి పని చేయాలని ఆమె కోరారు

# పద్మశ్రీ కనకరాజు ఇక లేరు

దవాఖానల్లో చికిత్స చేయించారు.శుక్రవారం సాయంత్రం ఆరోగ్యం క్షీణించి తుదిశ్వాస విడిచారు. గుస్సాడీ నృత్య గురువుగా పేరుగాంచిన కనకరాజు వందలాది మంది యువకుల కు తన కళను నేర్పించారు. దేశవ్యాప్తంగా గుస్సాడీ నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2021 నవంబర్ 9న ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ పురస్కారాన్ని అందించింది. ఆదివాసీ గోండుల గుస్సాడి నృత్యానికి వన్నెతెచ్చిన గుస్సాడి కనకరాజు మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కనకరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఆయన కృషిని గుర్తించిన నాటి బీఆర్ఎస్ ప్రభు త్వం తగురీతిలో ప్రోత్సహించి సతరించిందని వారు గుర్తుచేసుకున్నారు. ఆదివాసీల గుస్సాడీ నృత్యానికి దేశవ్యాప్త ఖ్యాతి ని తెచ్చారని కీర్తించారు. ఎర్రకోటపై తన నృత్యాన్ని ప్రదర్శించి తెలంగాణ ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింభించారని కేటీఆర్ గుర్తుచేశారు. గుస్సాడి నృత్యానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప కళాకారుడు కనకరాజు మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన మరణం పట్ల సీఎం తీవ్రం సంతాపం ప్రకటిస్తూ..

వారి కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కనకరాజు అంత్యక్రియలు స్వగామమైన మార్లవాయిలో ఆదివాసీల సంప్రదాయం ప్రకారం శనివారం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గ్రూప్-1 మెయిన్స్ లో కాపీయింగ్, చీర కొంగులో చిట్టీలు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :–**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగల్ పల్లి లోని సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలో కాపీయింగ్ చేస్తూ పట్టుబడిన మహిళా అభ్యర్థి ఇస్లవత్ లక్ష్మి చీర కొంగులో చిట్టీలు అతికించుకొచ్చిన అభ్యర్థి. పోలీసుల అదుపులో కాపీయింగ్ కు పాల్పడిన లక్ష్మి ఎస్ జి టి టీచర్ గా మహబూబ్ నగర్ లో పనిచేస్తుంది. ఇస్లావత్ లక్ష్మి, గట్ల కానాపూర్ గ్రామం, పెద్దామామిడి మండలం, మహబూబ్ నగర్ జిల్లా వాసి. టి జి పి ఎస్ సి నిబంధనల ప్రకారం అధికారులు చర్యలు తీసుకోనున్నరు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత కన్నుమూత



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–**




జైనూరు మండలం మర్లవాయి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడీ నృత్య కళాకారుడు కనకరాజు అనారోగ్యంతో మృతిఈనెల 26న శనివారం మధ్యాహ్నం మార్లవాయి గ్రామంలో ఆదివాసి సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించనున్న కుటుంబ సభ్యులుగుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తూ నేర్పుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన కనకరాజుకు 2021లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించిందిఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో 2021 నవంబరు 9న అవార్డును ప్రధానం చేసిన కేంద్ర ప్రభుత్వం

## వేధింపులు భరించలేక ఒకరి ఆత్మహత్య

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–**
రెబ్బెన మండల కేంద్రానికి చెందిన రామ్ టెంకి వెంకటేష్ 48 వేధింపులు భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు వివరాల్లోకి వెళితే రెబ్బెన మండల కేంద్రానికి చెందిన రామ్ టెంకి వెంకటేష్ ఒక ఫెర్టిలైజర్ షాపులో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు మంచిర్యాలకు చెందిన పుష్ప అనే సమీప బంధువు తో భూమి విషయమై పరిచయం ఏర్పడి తరచుగా మాట్లాడుకునేవాళ్లు ఈ పరిచయం అక్రమ సంబంధానికి దారితీసింది. ఈ విషయం వెంకటేష్ కుటుంబ సభ్యులకు తెలియడంతో పంచాయతీ పెట్టి మందలించడగా సదరు మహిళతో మాట్లాడడం మానేశాడు. అయినప్పటికీ సదరు మహిళ తరచుగా వెంకటేష్ కు ఫోన్లు చేస్తూ తనతో మాట్లాడకపోతే చనిపోతానని బెదిరించగా వెంకటేష్ ఫోన్లో మాట్లాడాడు ఫోన్లో మాట్లాడిన విషయం తెలుసుకున్న సదరు మహిళా తమ్ముడు ఆమె భర్త వెంకటేష్ ను బెదిరించి మానసికంగా ఇబ్బందులకు గురి చేశారు. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీన సదరు మహిళ వెంకటేష్ కు ఫోన్ చేసి మాట్లాడగా సదరు మహిళా భర్త మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంకటేష్ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ విషయమై ప్రతిరోజు వెంకటేష్ బాధపడుతూ మానసికంగా ఇబ్బంది పడుతూ ఉండగా వారి వేధింపులు తగ్గకపోవడంతో మనోవేదన చెందుతూ 24వ తేదీ రాత్రి పురుగుల మందు తాగి ఇంటి నుండి బయటకు వచ్చి వాంతులు చేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి నిల దీశారు వారి వేధింపులు భరించలేక పూల మందు తాగానని మరణ వాంగ్మూలం కూడా రాసానని వెంకటేష్ కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లాడు అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే వెంకటేష్ ను మంచిర్యాల అక్కడి నుండి కరీంనగర్ అక్కడి నుండి వరంగల్ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యలోని హుజురాబాద్ వద్ద వెంకటేష్ మృతి చెందాడు వెంకటేష్ భార్య రామ్ టెంకి విజయ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు

## ఆధునీకరణ దిశగా 'కోయిల్‌సాగర్'



**హైదరాబాద్,అక్షర విజేత,**
కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిర్వహణను ఆధునికీకరించనున్నారు. అధునాతన స్కాడ(సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్) సిస్టమ్‌తో అనుసంధానం చేయనున్నారు. దాదాపు రూ.2 కోట్ల అంచానా వ్యయంతో ఈ పనులను ప్రతిపాదించగా ఓఅండ్ఎం ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్) కమిటీ ఆమోదం తెలిపింది.

# జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ (జే ఐ హెచ్)75 సంవత్సరాలుగా దేశంలో ప్రజల సేవలో నిమగ్నమై ఉంది

అక్షర విజేత ఖమ్మం :
జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ (జెఐహెచ్) గత 75 సంవత్సరాలుగా మన దేశంలో ప్రజల సేవలో నిమగ్నమై ఉంది. జెఐహెచ్ పేదలు, నిరుపేదలకు సహాయం చేయడం, విధవరాలుకు ఆర్థిక సహాయం అందించడం, అనాధలు మరియు నిరుపేద పిల్లలకు విద్యా సహాయం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్ స్థానిక కార్యాలయంలో పత్రిక సమావేశంలో అన్నారు . తెలంగాణలో, జెఐహెచ్ క్లినిక్‌లు మరియు మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను నడుపుతోంది, అక్కడ నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తోంది. అదనంగా, పేద విద్యార్థులకు సాంకేతిక విద్యా సహాయం మరియు ఉచిత కంప్యూటర్ విద్యను అందించేందుకు వివిధ ప్రాంతాలలో కంప్యూటర్ కేంద్రాలను నడుపుతోంది. ఈ సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా, జెఐహెచ్ సమాజంలో సత్యం, ధర్మం, శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, సామాజిక దుష్ప్రవర్తనలను నిర్మూలించడానికి కట్టుబడి ఉంది. జెఐహెచ్ తరచుగా మానవాళిని సరైన మార్గం వైపు నడిపించేందుకు కృషి చేస్తోంది మరియు ప్రత్యేకంగా అణగారిన మరియు వెనుకబడిన సమాజాల కోసం సామాజిక సమానత్వం సాధించడానికి కృషి చేస్తోంది. తెలంగాణ ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెరుగైన పరిపాలన మరియు విధానాలను ఆశించి ఎన్నుకున్నారు. మైనారిటీలు, ప్రత్యేకించి, ఈ ప్రభుత్వం వారికి మాత్రమే కాకుండా ఎస్సీ మరియు ఎస్టీ కులాల పట్ల కూడా న్యాయం చేస్తుందని ఆశిస్తున్నారు. అయితే, ప్రభుత్వ సంస్థల్లో ముస్లిం ప్రతినిధులు తక్కువగా ఉండటం, చట్టం మరియు శాంతి భద్రత దెబ్బతినటం, మరియు నిరుద్యోగం పెరుగుతున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి ఖమ్మం జిల్లాలో జరిగిన వరదలో ఆస్తులు మరియు ప్రాణాలు నష్టపోయాయి. జెఐహెచ్ నాయకత్వం మరియు కార్యకర్తలు ఖమ్మం ప్రాంతంలో తక్షణమే స్పందించి, వరద మరియు భారీ వర్షాల వల్ల ప్రభావితమైన నివాసితులకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మా బృందం సుమారు 5,000 వరద బాధితులను పరిశీలించింది. అనంతరం, మేము రేషన్ కిట్లు, ఆహార ప్యాకెట్లను, పాత్రలు, మంచాలు మరియు మెట్లు వంటి గృహవసతుల వస్తువులను పంపిణీ చేశాం. తమ ఇళ్లు పాడైన బాధితులకు నివాస వసతి కూడా అందించాము. ప్రభావిత వ్యాపారాలకు మేము తిరిగి పునఃప్రారంభం చేసుకునేందుకు సహాయం చేస్తున్నాము. అదనంగా, మేము బాధితులలో కొన్ని వ్యక్తులకు వీల్ చైర్లు మరియు ఇ-రిక్షాలను అందించాలనుకుంటున్నాము. ..హైదరాబాద్ అభివృద్ధి సంస్థ ఇటీవల జలాశయాల చుట్టూ అనధికారిక నిర్మాణాలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన కూల్చివేతలు ప్రజల్లో ఆందోళన మరియు కోపాన్ని కలిగించాయి. సరస్సులు, నాళాలు మరియు ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో ప్రభుత్వం హక్కు కలిగి ఉన్నప్పటికీ, పేద నివాసితుల పట్ల సానుకూల దృక్కోణం తీసుకోవాలని, ప్రజలకు హాని కలిగించకుండా ఉండాలని జెఐహెచ్ కోరుతోంది. మెదక్‌లో




ఇటీవల జరిగిన మత పరమైన ఉద్రిక్తతల తరువాత, అసిఫాబాద్ జిల్లా జైనూరు పట్టణంలో మసీదులను లక్ష్యంగా చేసుకుని, పవిత్ర ఖురాన్‌ను అవమానపరిచిన సంఘటనలు, ముస్లింల వ్యాపారాలు మరియు ఆస్తులను నాశనం చేయడం జరగడం బాధాకరం. అదే మతతత్వ శక్తులు సికింద్రాబాద్ మరియు జహీరాబాద్ ప్రాంతాలలో ఆందోళనలను వ్యాప్తి చేస్తున్నారు. ఇలాంటి మతపరమైన సంఘటనలు జరగకూడదు. పూర్వపు ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు చాలా అరుదుగా జరిగాయి. తెలంగాణ పోలీసులు శాంతి మరియు సామరస్యాన్ని పరిరక్షించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, మరియు శాంతి భద్రతను కాపాడడంలో మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాము.
2024 వక్ఫ్ (సవరణ) బిల్లుపై జెఐహెచ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. వక్ఫ్ ఆస్తుల స్వాయత్తతను మరియు సక్రమమైన నిర్వహణను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఈ సవరణలకు ఉందని నమ్ముతుంది. ఈ బిల్లు మైనారిటీలకు రాజ్యాంగంలో హామీ ఇచ్చిన హక్కులకు సవాలు చేస్తోంది మరియు దేశవ్యాప్తంగా వక్ఫ్ సంస్థల స్వేచ్ఛ మరియు స్వతంత్రతను దెబ్బతీయవచ్చు. కేంద్రంలో కాంగ్రెస్ ఈ బిల్లును వ్యతిరేకించడం సరిగ్గా చేసిందని జెఐహెచ్ ప్రశంసిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను ఆక్రమణ మరియు దుర్వినియోగం నుండి రక్షించడంలో దృఢమైన వైఖరి తీసుకోవాలని కోరుతోంది. తెలంగాణ ప్రభుత్వం పై చెప్పిన సమస్యలను తీవ్రంగా పరిగణించాలి. ఈ సందర్భంలో, జెఐహెచ్ జర్నలిస్టుల వర్గాన్ని సమాజ నిర్మాణంలో మరియు మత సామరస్యాన్ని కాపాడడంలో కల్పిత వార్తలు మరియు పుకార్లను తొలగించడంలో వారి పూర్తి పాత్రను పోషించాల్సిందిగా కోరుతోంది. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ద్వారా జర్నలిస్టులు ప్రజా సంక్షేమం కోసం పని చేయవచ్చుని అన్నారు ఈ పత్రిక సమావేశంలో జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ హైదరాబాద్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ ముబషిర్ అహ్మద్, రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి స్పీడ్ సైకలింగ్ పోటీల్లో ఎంపికైన మక్తల్ శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్
తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు ఈ నెల 20న కొత్త గార్లపల్లి రోడ్డులో నిర్వహించిన ,పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో మక్తల్ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు భార్గవి, లావణ్య, పల్లవి ,రోహిత్ 14 సంవత్సరాల లోపు రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ డివి .చారి, .పి ఈ టి సి. అమ్రేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు నవంబర్ 4 నుండి 6 వరకు జనగాం జిల్లా కేంద్రంలో జరుగు సైకిల్ పోటీలలో పాల్గొంటారని పీఈటి అమ్రేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్స్ అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డివి చారి మాట్లాడుతూ మా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషమని వారికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. రాష్ట్ర స్థాయి సైకలింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను, అందుకు కృషి చేసిన పిఈటి అమ్రేష్ ను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర



సైకిల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు, నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్, బి.గోపాలం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.

## అధ్యక్షులుగా ఎ.బాల శంకర్ ఎంపీడీఓ మంచాల.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయములో మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు సమావేశము ఏర్పాటు చేసుకొని, రంగారెడ్డి జిల్లా మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల అసోసియేషన్ ను ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించి ఎన్నుకోవడం జరిగినది. రంగారెడ్డి జిల్లా ఎంపీడీఓల అసోసియేషన్ అధ్యక్షులుగా ఎ.బాల శంకర్ ఎంపీడీఓ మంచాల, జనరల్ సెక్రెటరీ బి.సంధ్య ఎంపీడీఓ మొయినాబాద్, కోశాధికారి శ్రీకాంత్ ఎంపీడీఓ తలకొండపల్లి, ఉపాధ్యక్షులు మున్ని ఎంపీడీఓ శంషాబాద్, ఈసీ మెంబర్స్ గా ప్రవీణ్, ఎంపీడీఓ జిల్లెడ్ చౌధరిగుడ, హిమ బిందు ఎంపీడీఓ చేవెళ్ళసుజాత నాయక్, ఎంపీడీఓ కడ్తాల్ ను



ఎన్నుకోవడం జరిగింది.

## మహబూబ్ నగర్: సమీకృత బాలబాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన

అక్షర విజేత మహబూబ్నగర ప్రతినిధి:
మహబూబ్ నగర్: ఐటిఐ కళాశాల ప్రాంగణంలో 9. 48 కోట్ల తో సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తదితరులు పాల్గొన్నారు.




## శీనన్న జన్మదినోత్సవం అక్టోబర్ 28 న రోజున సేవా కార్యక్రమాలు చేపట్టండి

### ఉమ్మడి జిల్లాల్లోని పొంగులేటి అభిమానులకు దయాకర్ రెడ్డి పిలుపు.




అక్షర విజేత ఖమ్మం :
మన ప్రియతమ నాయకులు ఉమ్మడిఖమ్మంజిల్లాముద్దుబిడ్డ,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి... తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం ఈనెల 28న సోమవారం పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మంజిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని పొంగులేటి అభిమానులకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు, అనాథ, వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులందరూ ఆయా సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

## జాపాల గ్రామానికి ఎల్ఈడి లైట్లు.అడిగిన వెంటనే లైట్లు మంజూరు మంజూరు చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
జాపాల గ్రామానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి 28 ఎల్ఈడీ లైట్లు అందజేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం జాపాల గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సొప్పరి దశరథ ముదిరాజు ఆధ్వర్యంలో ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు దశరథ మాట్లాడుతూ మా జాపాల గ్రామానికి ఎల్ఈడి లైట్లు అడిగిన వెంటనే మంజూరు చేయించినందుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి జాపాల గ్రామ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సొప్పరి దశరథ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి మఱ్రి నిత్య నిరంజన్ రెడ్డి సహకారంతో దశలవారీగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, ఓరుగంటి మహేష్ గౌడ్, మాదరమోని వెంకటేష్ ముదిరాజ్, మంథని మల్లేష్ యాదవ్, గ్రామ పంచాయతీ సిబ్బంది జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రెబ్బన సర్కిల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన బుద్దె స్వామి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
అసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బుద్దె స్వామి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు బుద్దె స్వామి రామగుండం కమిషనేట్ లోని సిసిఆర్బి నుంచి ఇక్కడికి బదిలీపై రావడం జరిగింది బుద్దె స్వామి గతంలో కూడా ఆసిఫాబాద్ జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు



## పెంట్యాల పుల్లయ్య అక్రమ అరెస్టును ఖండించిన - ఎంపీ రవిచంద్ర

అక్షర విజేత ఖమ్మం:-
చింతకాని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య పై అక్రమంగా కేసు పెట్టి, అరెస్టు చేయడం ద్వారా అధికార పార్టీ నేతలు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇలాంటి బెదిరింపు చర్యలతో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు లొంగతీసుకోలేరని ఆయన పేర్కొన్నారు. పుల్లయ్య ను అన్యాయంగా అరెస్టు చేసి, జైల్లో నిర్బంధించడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు రాజకీయ ప్రేరేపిత చర్యగా స్పష్టం అవుతోంది. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను, న్యాయ వ్యవస్థను దెబ్బతీసేందుకు దోహదపడతాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో వీటిని ప్రజలు ఏ మాత్రం హర్షించరు. అరెస్టు సందర్భంగా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వైరా పోలీసు అధికారులపై చట్టపరంగా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పుల్లయ్య అరెస్టును తట్టుకోలేక ఆయన భార్య గుండెపోటుతో కుప్ప కూలినా.. అధికార పార్టీ నేతలు మానవతా విలువలను మరిచారని విమర్శించారు. ప్రజల మద్దతుతో ఇలాంటి చర్యలకు గుణపాఠం చెబుతామని అన్నారు. పుల్లయ్య పై పెట్టిన తప్పుడు కేసు ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.



# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే తపస్ ధ్యేయం

**అక్షర విజేత... నారాయణపేట జిల్లా / ఉట్కూర్**

ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపస్ మండల అధ్యక్షులు కృష్ణ డిమాండ్ చేయడం జరిగింది. కృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సమస్త పూర్ ,కొల్లూరు ,చిన్న పొర్ల ,ఎడివెల్లి ,మల్లేపల్లి, పెద్దపొర్ల, నాగిరెడ్డిపల్లి, పులిమామిడి ,అవసలోనిపల్లి, మగ్దుంపూర్ ,ఎర్గట్ పల్లి, బాపూర్ గ్రామాలలోని నూతన ఉపాధ్యాయులచే సభ్యత్వం నమోదు చేయడం జరిగింది. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని అదేవిధంగా పిఆర్సిని తొందరగా అమలు చేయాలని కోరడం జరిగింది. తపస్ ఆధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే మూడు డిఏలు అమలు చేస్తామని ప్రకటించడం జరిగింది కానీ ఇప్పటివరకు ఒక డి ఏ కూడా ప్రకటించలేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి డి ఏ లను మరియు పిఆర్సిని మరియు ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, నరసింగప్ప,బన్నెష్,



పృథ్వీరాజ్ ,నర్సిములు, ఆనంద్, స్వప్న, కిరణ్, హాజీ బాబా, శివరాజ్, సంతోష్, అనిత, మహేష్, శివాని స్వరూప రాణి గోదావరి మంజుల తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.

## ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తెలంగాణ రాష్ట్రంలో గత 6 యేండ్లు నుండి విడుదల కానీ బకాయిలు ఉన్న 8,243 కోట్లు రూపాయల పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని శుక్రవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇబ్రహీంపట్నం తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతర విలేకరులతో డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ ధర్నాకి విద్యార్థులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. రాష్ట్రంలో ప్రజాపాలన తెచ్చాము అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత 6 యేండ్లు బకాయిలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయలేదు, కాంగ్రెస్ నాడు ఫీజులు కోసం అసెంబ్లీలో ధర్నా చేసిందని, నేడు అదే కాంగ్రెస్ ఫీజులు విడుదల చేయమంటే పోలీసులతో అణిచివేత చర్యలకి దిగుతుంది అన్నారు. రాష్ట్రంలో తక్షణమే ప్రభుత్వం చోరవ తీసుకుని ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి



పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షులు బోడ వంశీ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్, శ్రీకాంత్, లక్ష్మణ్, రాకేష్ శివ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ యువకుల కోరిక మేరకు గ్రంథాలయ నిర్మాణానికి నిధులు కేటాయిస్తాం.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ అలుగంటి మాధుసూదన్ రెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం మండలం (పెత్తుల్ల) తూలేకాలన్ గ్రామానికి చెందిన యువత జిల్లా గ్రంథాలయ చైర్మన్ అలుగంటి మాధుసూదన్ రెడ్డి ని కలసి గ్రంథాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ యువత కోసం పెత్తుల్ల గ్రామంలో గ్రంథాలయ నిర్మాణానికి నిధులు కేటాఇస్తాం అని తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రములో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, సత్తు శేషాంక్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కోడూరి పండు, దోమ సుదర్శన్ రెడ్డి, సత్తు నారన్ రెడ్డి, బోడ మహేందర్, బోడా విజయ్, మనోహర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రభు, జక్కుల మల్లేష్, కోడూరి విరేష్, శంకర్ రాజు, వెంకటేష్, మహేష్, సాయి, మహేష్, మల్లేష్, శివ, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, బుగ్గరాములు, యాదయ్య, అంజయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా ప్రగతికి ముగ్గురు మంత్రులు అభివృద్ధిలో పోటీ పడతారు అనుకుంటే.. కేవలం

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై కేసులు పెట్టడం లోనే పోటీ చూపిస్తున్నారు

**అక్షర విజేత ఖమ్మం :-**

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మధిర నియోజకవర్గ ఇంచార్జి మరియు మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ–బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నేతల తీరును తీవ్రంగా ఖండించారు.. అధికారం పార్టీ నాయకుల ఒత్తిడితో పోలీసు వ్యవస్థ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే... భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజావ్యతిరేకత కూడబెట్టుకున్న తీరుతో మండల స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రజలతో మమేకమవుతున్న విధానాలతో తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే.. పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ పోలీసులకు ఫ్రెండ్లీ పోలీస్ గా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కేసీఆర్ గారు వారి కీర్తిని పెంచే విధంగా పాలనను కొనసాగించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు పోలీసులను తప్పుడు కేసులకు ప్రోత్సహిస్తూ... జిల్లాలో ఎప్పుడు లేని నూతన సంస్కృతికి తెరలేపుతున్నారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన భూమిని కబ్జా చేస్తే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి నేటికీ న్యాయం జరగలేదు..? విచారణలో నిజాలు తేలినప్పటికీ చనిపోయిన రైతు పొలానికి ఇప్పటికీ హద్దులు పెట్టలేదు. అలాగే విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మధిర నియోజకవర్గంలో రైతును పొట్టన పెట్టుకున్న సంఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలి.. వెంటనే ఆ శాఖ ద్వారా చనిపోయిన ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి అని తమ పార్టీ ద్వారా వారు డిమాండ్ చేశారు.కేసు వివరాలను అడిగి తెలుసుకునేందుకు ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా పోలీసు ఉన్నతాధికారి పోలీస్ కమిషనర్ గారికి ఫోన్ చేస్తే... కనీసం స్పందించరా...? ఎవరికి కనుసైగల్లో పోలీసు వ్యవస్థ పని చేస్తుందో తెలుస్తుంది. ఇల్లందు టౌన్ ఎస్సై యూనిఫామ్ వేసుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య కాళ్లపై పడడం సిగ్గుచేటు..!! యావత్ పోలీస్ వ్యవస్థ తలదించుకోవాల్సిన నీచమైన చర్య కాదా...?ఎవరికి ఊడిగం చేస్తున్నారు.. ఎవరికి అధికారం శాశ్వతం కాదు.. ప్రజలు కష్టపడ్డ సొమ్ముతో జీతాలు వస్తున్నాయి అనే విషయాన్ని మర్చిపోవద్దు.. ఎవరెన్ని ఒత్తులు చేసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నతాధికారులకు పట్టిన గతి మీకు పడుతుంది తస్మాత్ జాగ్రత్త..కాంగ్రెస్ పార్టీ నాయకుల అడుగులకు మడుగులు అంటుతున్న అధికారులు హుందాతనంతో వివరించే అధికారులను చూసి నేర్చుకోవాలని హితవు పలుకుతున్నాం అని వారు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, తెలంగాణ ఉద్యమకారులు, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, లీగల్ సెల్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక మాసం సందర్భంగా పంచారామాలకు ప్రత్యేక బస్సులు...




**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

దేవరకొండ బస్ స్టేషన్ నుంచి కార్తీక మాసం సందర్భంగా ఏపీలోని పంచారామ క్షేత్రాలకు నవంబర్ 3,10,14,17,24 తేదీల్లో రాత్రి 8 గంటలకు (ప్రతి ఆదివారం) ప్రత్యేక డీలక్స్ బస్సులు నడుపుతున్నట్లు డీఎం తల్లాడ రమేశ్ బాబు తెలిపారు. పంచారామ క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను ఒకే రోజు దర్శించుకోవచ్చని చెప్పారు. పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,200గా ఛార్జ్ ఉంటుందన్నారు.ఐ

## పెద్ద శంకరంపేటలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగాబంద్...భారీ ర్యాలీ..





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట్.. హిందూ ఆరాధ్య దేవి దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడానికి నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన బంధు కార్యక్రమం నిర్వహించారు.. పెద్ద శంకరంపేటలోని వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి నిరసన కార్యక్రమంలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. పేటలోని రామాలయం నుండి హిందూ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పట్టణ పురవీధుల గుండా జైశ్రీరామ్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవి దేవతల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై ప్రభుత్వం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఐ

## దేవరకొండ నియోజకవర్గం గిరిజనగర్కు తాగునీళ్లు అందించాలని కోరిన తండావాసులు.



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**

కొండభీమనపల్లి గ్రామపంచాయతీ గిరిజనగర్ తండాకు తాగునీళ్లు అందించాలని గ్రామస్థులు ఎంపీడీవో డానియల్ను కోరారు. ఎంపీడీవో తండాకు చేరుకొని పరిశీలించి మిషన్ భగీరథ ఏఈకి తండావాసులు కోరిన విధంగా నీళు అందించాలని సూచించారు. తండాలో ఉన్న లోఓల్టేజ్ సమస్యను ఎంపీడీవోకు వివరించగా విద్యుత్ ఏఈతో మాట్లాడి, సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు హరిలాల్, అంజయ్య, మల్లేష్, బాలు, వశ్రం పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పట్లోళ్లసంజీవరెడ్డి...

## బిఆర్ఎస్ పాలన వైఖరి వల్లే విద్యా వ్యవస్థ భ్రష్టు

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహన్ని ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.వసతి గృహం లో ఉన్న పరిసరాలను ఆయన పరిశీలించారు.వసతి గృహంలో త్రాగునీటి,విద్యుత్ తదితర సమస్యలను వార్డెన్ విజయ ఆయన ద్రుష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రఫిక్ హనీషా మండల నిధుల నుండి నిధులు తీసుకొని సమస్యలు తీర్చాలను ఆమెకు అదేచించారు. వారితో అధికారులు, తాసిల్దార్ గ్రేసీ భాయ్, ఎంఈఓ వెంకటేశం, ఆర్. ఐ. సంగప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, ఆర్ ఎన్ సంతోష్ కుమార్, నాయకులు నారా గౌడ్, తాజా మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ ,దాచ సంగమేశ్వర్, పెర్మల్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలి...

- భారీగా రైతులు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి వినతి పత్రం అందజేత...
- రైతులను దోకా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..
- రుణమాఫీని పూర్తి చేయకపోతే త్వరలో అసెంబ్లీని ముట్టడిస్తాం...
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్..



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:**
నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు భారీ ఎత్తున నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గరకు చేరుకొని రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కి వినతిపత్రం అందజేశారు.భారీ



ఎత్తున వెయ్యి మందికి పైగా రైతులు కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ బయటకు వచ్చి తమ విన్నపాన్ని వినాలని కొద్ది సేపు నిరసన వ్యక్తం చేశారు.తదనంతరం కలెక్టర్ బయటకొచ్చి వినతి పత్రం స్వీకరించి త్వరలో రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతి కుటుంబానికి రుణమాఫీ అయ్యేటట్లు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.- ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పది నెలలుగావస్తున్న ఇప్పటికి రెండు లక్షల లోపు రుణమాఫీ కాలేదని అలాగే పెట్టుబడి సాయంగా రైతులకు ఇస్తామన్న రైతు భరోసా కు దిక్కు లేదని విమర్శించారు.ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకము,భూమి పాస్ పుస్తకంలో పేర్లలో చిన్న చిన్న తప్పులు ఉన్నాయన్నా సాకుతో కూడా రుణమాఫీ చేయడం లేదని వెంటనే ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ బ్యాంకార్ లతో సమావేశం ఏర్పాటు చేసి రుణమాఫీ పూర్తి అయ్యేటట్లు చేయాలని తెలిపారు. ఒక వైపు ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేశామని గొప్పగా చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతులకు రుణమాఫీ కానివారు ఎందరో ఉన్నారని కలెక్టర్ దగ్గరకు వచ్చినటువంటి రైతులను చూస్తే అర్థమవుతుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోతే జోగులాంబ గద్వాల జిల్లా నుంచి భారీ ఎత్తున రైతులు అసెంబ్లీకి చేరుకొని నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా అనేక వంకలు చెప్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ అవతారం వచ్చిందని, ప్రశ్నించే వారిని అణగదుకుతూ విద్యార్థుల పైన లాఠీచార్జి చేస్తూ అమానుష చర్యలకు దిగుతుందే తప్పా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు లవన్న, వెంకట్రాములు, గట్టు ధరూర్ మల్దకల్ మండలాల అధ్యక్షులు బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవింద్,విష్ణు, నాయకులు తిమ్మప్ప,ప్రేమ్ రాజ్, నజుముల్లా, శ్రీనివాస్ యాదవ్,రంగస్వామి విజయ్, రాముడు, డొడ్డన్న లక్ష్మన్న సర్వేశ్, పరుష,గజేంద్ర,రాము, మునెప్ప, అమరేష్, అంజి, హనుమేష్, సురేష్, ఆంజనేయులు, వీరితో పాటు రుణమాఫీ గాని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ పట్టణం ఐటిఐ కళాశాల ప్రాంగణం

## - సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన

**అక్షర విజేత మహబూబ్నగర్ ప్రతినిధి**
9.48 కోట్ల తో సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



తదితరులు

# చేర్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించిన సిఐ ఎల్ శ్రీను

**అక్షర విజేత, కొమురవెల్లి:**
చేర్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు బాలికలకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, సోషల్ మీడియా సెల్ ఫోన్, తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సిఐ ఎల్ శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం. ఈ సందర్భంగా చేర్యాల సీఐ ఎల్ శ్రీను మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం బాలికల, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ వినియోగం దాని పర్యవసానాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుక్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గురించి, సైబర్ ఆన్లైన్ మోసాలు ఆన్లైన్ లోన్ న్యూడ్ కాల్స్ గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి తదితర అంశాల గురించి, చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 కి సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ





కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ జ్యోతి, అధ్యాపకులు, హుస్నాబాద్ డివిజన్ షీటీమ్ బృందం సైదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడికి వీడ్కోలు ...

**అక్షర విజేత మల్దకల్:**
మల్దకల్: మండలంలోని నేతివానిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుడికి ఘనంగా ఆహ్వాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 9 సంవత్సరాలుగా తన వృత్తిని కొనసాగించి నేడు ధరూర్ మండలంలోని రేవులపల్లి పాఠశాలకు బదిలీ అయ్యారు. అలాగే బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుడికి ఘన స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.. అలాగే ఉపాధ్యాయులు బదిలీ అయిన సందర్భంగా విద్యార్థులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.- ఈ సందర్భంగా బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు మోహన్ మాట్లాడుతూ...పాధ్యాయ వృత్తిలో భాగంగా బదిలీలు కావడం సర్వసాధారణమని వారు చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి విద్యార్థుల విద్యకు నాంది అని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ తరాల కోసం శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ,యువకులు తిమ్మప్ప, సుధాకర్, విజయ్, తిమ్మప్ప, నర్సింహులు, పరుశరాముడు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ నియోజకవర్గం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
కొండమల్లేపల్లిలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బుడిగ వెంకటేష్, రామావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. ఇప్పటివరకు రూ.8300 కోట్లు బకాయిలు ఉన్నాయని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రం ఇచ్చారు.ం

# జోరుగా బిజెపి సభ్యత్వ పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో నర్సన్ గౌడ్




**అక్షర విజేత నారాయణపేట/మరికల్**
మరికల్ మండలం పసుపుల గ్రామంలో జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డోకూరు తిరుపతి రెడ్డి.సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ వేణుగోపాల్.ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీరామ్.రమేష్.వెంకటేష్. రాజేష్. నిఖిల్. నరేష్. కిషోర్. శేఖర్ రెడ్డి హనుమంతు. నరసింహ. చారి తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ని కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు

**అక్షర విజేత గద్వాల**
జోగులాంబ గద్వాల జిల్లా:
జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటసారిగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు.



# కారు మోటార్ సైకిల్ డీః మెడికల్ రిప్రిజెంటివ్ కు గాయాలు



**అక్షర విజేత మహబూబ్నగర్ ప్రతినిధి**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు చౌరస్తా బైపాస్ వద్ద నేటి మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డును దాటుతున్న ద్విచక్ర వాహనదారుడిని ఒక ఇన్నోవా వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం ఇన్నోవా వాహనం చాలా వేగంగా ఉందని తెలుస్తోంది. క్షతగాత్రుడిని వెంటనే స్థానికులు పక్కనే ఉన్న ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు మెడికల్ రిప్రజెంటేటివ్ అని..కారు నారాయణపేటకు చెందిన డాక్టర్ రంజిత్ కుమార్ ది అని తెలుస్తోంది..

# పంచాయతీ కార్యాలయంలో వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం.

## గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మధుసూదన్.

## గ్రామ కార్యదర్శి పై విచారణ చేపడతాం... డిఎల్పిఓ సాధన.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చౌదర్ పల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది, ఆస్తి దృవీకరణ పత్రం కావాలని పంచాయతీ కార్యదర్శి చుట్టూ ఆరు నెలలుగా తిరుగిన ఇవ్వక పోవడంతో మనస్థాపనికి గురైన వ్యక్తి మధుసూదన్ (36) గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు. ప్రస్తుతం హైదరాబాదులోని గాంధీ హాస్పటల్ చికిత్స పొందుతున్నాడు. మరో బాధితుడు గోదాసు రాములు మాట్లాడుతూ తన ఇంటి పర్మిషన్ కోసం 6, 7 నెలలుగా కార్యదర్శి చుట్టూ తిరిగిన ఫలితం లేదని వాపోయాడు. గ్రామంలో పంచాయితీ కార్యదర్శి జ్యోష్న, కరోబర్ లింగం ఇద్దరు కలసి గ్రామాల్లో విపరీతంగా అవినీతి చేస్తున్నారని గ్రామస్తులు తీవ్ర స్థాయిలో



ధ్వజమెత్తారు. విచారణ నిమ్మితం ఇబ్రహీంపట్నం డి ఎల్ పి ఓ సాధన చౌదర్ పల్లి గ్రామ పంచాయతీలో వివరాలు సేకరించారు. చౌదర్ పల్లి గ్రామ కార్యదర్శి పై గ్రామస్తులు చేసిన ఆరోపణలపై పూర్తి విచారణ చేపట్టమని తెలిపారు. పూర్తి ఆధారాలతో రంగారెడ్డి జిల్లా పంచాయితీ అధికారికి సమర్పిస్తామని తెలిపారు. గ్రామ కార్యదర్శి జ్యోష్నా మాట్లాడుతూ నాపైన వచ్చిన ఆరోపణలను అవస్తవమని పూర్తి ఆధారాలతో ఉన్నత అధికారులకు అన్ని వివరాలు సమర్పిస్తాం అన్నారు.

# 30 మందినిరుపేదసోదరీమణులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

## -నేషనల్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ నరాల సత్యనారాయణ.

**అక్షర విజేత ఖమ్మం :**

ఖమ్మం సెంట్రల్ ఆఫీస్ లో ఈరోజు 30 మంది సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులకు 10 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది ఖమ్మం టౌన్ లో పదివేల మంది పేదలకు సహాయం చేయాలని సఖీ జాతీయ మహిళా మండలి నిర్ణయం తీసుకున్నది వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, అనాధ బాలబాలికలకు సేవ చేయాలని సఖీజాతీయ మహిళా మండలి నిర్ణయం తీసుకున్నది వృద్ధాశ్రమాలను నిర్మించాలని, అనాధ బాలబాలికల ఆశ్రమాలను నిర్మించాలని సఖి జాతీయా మహిళా మండలి ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది సఖీ జాతీయ మహిళా మండలి ద్వారా నిరుపేద మహిళలకు, వితంతువులకు, వికలాంగులకు, పేదరికంలో ఉన్నవారికి, దారిద్ర రేఖకు దిగువున జీవిస్తున్న వారికి సేవా కార్యక్రమాలు చేయాలని సఖీ జాతీయ మహిళా మండలి నిర్ణయం తీసుకున్నది ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ దిరిశాల ఉమా, నేషనల్ కో చైర్ పర్సన్ అనికా గౌరీ, నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య, నేషనల్ కో కన్వీనర్స్ షేక్ సోనీ, గంగుల శ్రీదేవి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీస్ దుగ్గిరాల కోటేశ్వరి, రణబోతుల ఉమా, నేషనల్ సెక్రటరీ సిహెచ్ నాగమణి, నేషనల్ జాయింట్ సెక్రటరీలు మహేశ్వర పుమాధవి,



ఊటుకూరు సింధు, నేషనల్ కమిటీ మెంబర్స్ కేశవపట్నం రాజ్యలక్ష్మి, లతా, అనసూర్య, షేక్ చాంద్ బి, రేణుక, అనసూర్య, సరోజిని, సున్నం దీప్తి, మౌనిక, పద్మావతి తదితర 40 మంది సోదరీమణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాట్లాడే విధానాన్ని మాకు నేర్పించాల్సింది కాదు మీ ముఖ్యమంత్రి

# రేవంత్ కు బిఆర్ఎస్ యువజన వాదం

**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో బి ఆర్ ఎస్ ప్రజాక్షేత్రంలో మాట్లాడే పద్ధతి గురించి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నేర్పించాల్సిన అవసరం లేదని ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి మీ నాయకుడు రేవంత్ రెడ్డి నేర్పించాల్సింది గా బిఆర్ఎస్ నాయకులు సూచించారు.మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షులు చిన్న హనుమంతు,కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్,జగ్గాలి రాములు,మొగులప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యానాలను ఖండిస్తూ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి ఏం చేశారో మీకు చెప్పాల్సిన అవసరం లేదని నియోజకవర్గ ప్రజలకు తెలుసు కాబట్టి మూడు పర్యాలు వారిని గెలిపించిన చరిత్ర చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు వారి కృషి వలన సంగాబండ భూత్పూర్ రిజర్వాయర్లను పూర్తిచేసి నియోజకవర్గంలో దాదాపు లక్ష యాభై వేల ఎకరాలకు సాగునారు అందించిన చరిత్ర వారిది అని అన్నారు రైతన్నలు ఎంతో సంతోషంగా ఉన్నారంటే వారి కృషి ఫలితం అని చెప్పారు వాస్తవంగా 18 సంవత్సరాలుగా మా నాయకుడు చిట్టెం రామన్న తన సొంతగా ఆర్థికంగా అభివృద్ధి చెందని మాట వాస్తవమని అని అది మేము సైతం ఒప్పుకుంటామని కానీ మీరు 10 నెలలు వ్యక్తిగతంగా ఎంత అభివృద్ధి చెందారో ఆర్థికంగా నియోజకవర్గ ప్రజల ముందు అద్దంలాగా కనిపిస్తుందని విషయాన్ని మర్చిపోవద్దని ఎమ్మెల్యేకు వారు సూచించారు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎప్పుడు లిఫ్టుల కింద సాగు చేసే రైతులకు వ్యక్తిగతంగా కరెంటు బిల్లులు పంపించిన దాఖలాలు లేవని అవి తెలుసుకోవాల్సిన అవసరం ఎమ్మెల్యే కి ఎంతైనా ఉందని వారు తెలిపారు రైతుల పక్షాన ప్రశ్నిస్తే ఎదురు దాడి చేసి



తప్పించుకోవాలని చూడడం సరైనది కాదన్నారు పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా డిగ్రీ కళాశాల కోర్ట్ 150 పడకల ఆసుపత్రి కృష్ణ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంగంబండ నిర్వాసితులకు నిధులు మంజూరు చేయిస్తే వాటిని ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంజూరు చేయించినట్లు చెప్పుకోవడం చూసి నియోజకవర్గంలోని ప్రజలు యువకులు నవ్వుకుంటున్నారు అనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు మీరు ఏ చర్చకు సిద్ధమైన దానికి మా నాయకుడు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అవసరమైన సమయంలో కచ్చితంగా రావడానికి సిద్ధంగా ఉన్నారు ఏమాత్రం వెనుకంజ వేసే ప్రసక్తే లేదని తెలిపారు మీ తాటి ఆకుల చప్పట్లకు భయపడి ప్రసక్తి లేదని వారు స్పష్టం చేశారు ఈ విలేకరు సమావేశంలో బిఆర్.ఎస్ నాయకులు జుట్లశంకర్,నరసింహారెడ్డి,మన్నన్,శివారెడ్డి,అశోక్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్ తదితరులు

## బోడెపూడి రాజా జిల్లా కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజు సందర్భంగా బోడెపూడి ట్రస్ట్

## మూడవ వార్షికోత్సవం, తల సేమియా పిల్లల కోసం రక్తదాన అన్నదాన

**అక్షర విజేత ఖమ్మంః-**

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో గురువారం నాడు బోడెపూడి రాజా పుట్టినరోజు తో పాటు బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా తల సేమియా పిల్లల కోసం 100 మందితో రక్తదాన శిబిరం, 3000 మందికి అన్నదాన కార్యక్రమం ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేశారు దీనికి ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, మరియు ఖమ్మం ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి ముస్తఫా పాల్గొన్నారు హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రామ్ రెడ్డి మరియు బోడెపుడి రాజా మిత్రబృందం పాల్గొని సరదాగా బోడేపూడి రాజా డాన్స్ కూడా చేసి ప్రజలను ఈ కార్యక్రమాన్ని విజయవంత చేసిన ప్రతి ఒక్కరికి ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు.

## మృతి చెందిన మైనర్ బాలిక రాజేశ్వరి అంతక్రియలో పాల్గొన్న గొంగళ్ళ రంజిత్ కుమార్...

**- మరణానికి కారకులైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డి పై హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి..**

**- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం...**



**అక్షర విజేత గద్వాల టౌన్:**

మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో తీవ్ర నిర్బంధాల మధ్య, కుటుంబ సభ్యులను ఒత్తిడి చేసి రాజేశ్వరి అంత్యక్రియలు నిర్వహించడం దారుణం...మైనర్ బాలిక చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి..గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నాడు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి...



**అప్సర విజేత, పెద్ద శంకరంపేట్:**

శంకరంపేట్ మండల పరిధిలోని శివాయ్ పల్లి, విరోజ్ పల్లి,రామోజీ పల్లి, గ్రామాలలో ఈరోజు ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే మ ప్రభుత్వ ధ్యేయం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించడం జరిగింది, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరను అందిస్తాం, రైతులకు రెండు లక్షల లోపు ఉన్న రుణాలు చాలామంది వరకు మాఫీ కావడం జరిగింది కొంతమందికి మాత్రం టెక్నికల్ ఇష్యూ వల్ల కొందరికి రుణమాఫీ కాలేదు అందరి రైతులకు అయ్యే విధంగా చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని సరిచేసి ప్రతి ఒక్కరికి రుణమాఫీ అయ్యేవిధంగా చూడాలని అధికారులకు సూచించడం జరిగింది, రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఐకెపి అధికారులు,మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్,నారా గౌడ్, సంఘమేశ్వర్ ,సంతు సెట్ ,పెరుమాళ్ గౌడ్,రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ,రవి నాయక్,కుంట రాములు,సాయి రెడ్డి, పోచయ్య,గోపాల్,సాయిలు, శివకుమార్,రవి, రాజు,ప్రతాప్ గౌడ్, చందర్,అశోక్, తదితర మండల గ్రామ,నాయకులు పాల్గొన్నారు.

## గట్టు, ఎల్లందొడ్డి గ్రామాలను సందర్శించిన జలశక్తి అభియాన్ కేంద్ర బృందం..!



**అక్షర విజేత గట్టు:**

గట్టు గద్వాల జిల్లాలో గత రెండు రోజులుగా పర్యటిస్తున్న జలశక్తి అభియాన్ కేంద్ర బృందం సైంటిస్ట్ మధుసూదన్ ధరూర్, గట్టు మండలాలలో చేపడుతున్న పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావుతో కలిసి పరిశీలించారు.జల శక్తి అభియాన్ కింద గ్రామాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ, భావితరాలకు నీటి కొరత లేకుండా స్వచ్ఛమైన త్రాగునీరు అందించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నారి శక్తి సే జనశక్తి అనే నినాదంతో నీటి సంరక్షణలో మహిళలు భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామంలో చేపడుతున్న రూఫ్ గార్డెన్ నీటిని నిల్వ చేసే విధానాన్ని అలాగే గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నేటి పొదుపు, నేటి అవసరాలపై ప్రతిజ్ఞ లభించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ రహీముద్దీన్, శ్రీనివాస్, ఎంపీడీవో చెన్నయ్య, ఏపీఓ లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

**అక్షరవిజేత కాజిపేట**

కాజీపేట మండలం మడికొండ మెట్టుగుట్ట ఎంఎన్ఆర్ నగర్ ఎదుట రైల్వే ట్రాక్ పై మహిళా 34 సంవత్సరాలు వివాహిత ఆత్మహత్య చేసుకొని పడింది ఆమె చేతిపై శివమల్లు అని పచ్చబొట్టుంది.



సంబంధికులు ఎవరైనా ఉంటే కాజీపేట రైల్వే జి ఆర్ పి పోలీసులను సంప్రదించగలరని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ మల్లీశ్వరి





**అక్షర విజేత మల్యాల కొండగట్టు.**
మల్యాల మండలంలోని లంబాడిపెల్లి,తక్కల్లపల్లి మ్యాడంపెల్లి,మానాల గ్రామాల్లో వరిదాన్యకొనుగోలు కేంద్రాలను శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి ప్రారంభించారు.ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో తహశిల్దార్ మునిందర్,తక్కలపల్లి సింగిల్ విండో ఇన్చార్జి చైర్మన్ మెరుగు శోభ,ఏపిఎం రాజయ్య,సీసీ మనోజ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి,మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,నాయకులు ముత్యాల నరసింహారెడ్డి,ఆగంతం వంశీ,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, నల్లపు మల్లేశం,కట్కూరి ప్రశాంత్,మరాటి లక్ష్మీనారాయణ,మరాటి సత్తయ్య,గుర్రం వెంకన్నగౌడ్ , దిండు ప్రవీణ్ కుమార్,మరాటి గంగారెడ్డి,మల్లయ్య, మరాటి బుచ్చిరెడ్డి,భాస్కర్ రావు,పాక్స్ డైరెక్టర్లు తోట్ల చంద్రశేఖర్,తూకుంట్ల నర్సింహారెడ్డి చీకట్ల అశోక్, ఊకంటి అన్నారెడ్డి,ఏఎంసి డైరెక్టర్ ముప్పారం సాగర్, సుల్తాన్ లచ్చన్న,రంగు తిరుపతి గౌడ్,బైరి మనోహర్, గుర్రం సురేష్ గౌడ్,దిండు రమేష్,రైతులు,నాయకులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు - కలెక్టర్ పి ప్రావీణ్య





**అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్**
ఘనంగా అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.శుక్రవారం హనుమకొండ జె.ఎన్.ఎస్. స్టేడియంలో అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు.

డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించవచ్చు అని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలో, కళాశాలలో క్రీడల్లో రాణించడం వల్ల లాభాలపై బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, అలాగే స్నేహపూర్వక వాతావరణం క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.పోటీల ఆర్గనైజింగ్ సెక్రెటరీ , డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అందులో రేపు నిర్వహించబోయే క్రీడాంశాలు 1. కోకో, 2.టైక్వాండో,3.బాక్సింగ్, 4.చెస్, 5.జిమ్నాస్టిక్స్, 6.హాకీ, 7.వెయిట్ లిఫ్టింగ్, 8.ఆర్చరీ, 9.ఫెన్సింగ్ 10.అథ్లెటిక్స్ మొదలగు క్రీడలు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నందు నిర్వహించ బడునని ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, లేటెస్ట్ బోనఫైడ్, ఎస్.ఎస్.సి మెమో జిరాక్స్ ల పై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపల్ సంతకం చేయించుకొని ఉదయం 8 గంటలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు హాజరుకావాలని సూచించారు. గమనిక: జూడో క్రీడాంశము ఓ సిటీ స్టేడియం నందు నిర్వహించబడును. కావున క్రీడాకారులు రేపు ఉదయం ఉదయం 8 గంటలకు ఓ సిటీ స్టేడియం నందు లింగమూర్తి జూడో కోచ్ ను సంప్రదించగలరని సూచించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి జూనియర్ కళాశాల క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారులకు కలెక్టర్ చేతుల మీదగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ డి ఐ ఈ ఓ గోపాల్ రావు డాక్టర్ శ్రీధర్, వెంకట్ రెడ్డి, దస్రు నాయక్, బరపాటి గోపి, సతీష్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి



**అక్షర విజేత మల్యాల కొండగట్టు.**
మల్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని బీడీ కార్మిక సంఘం అధ్యక్షురాలు కొక్కుల శాంత,కార్యదర్శి సుతారి రాములు పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున శ్రీ ఆంజనేయ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో కొక్కుల శాంత మాట్లాడుతూ 1964న ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి జిల్లాస్థాయి రెండవ మహాసభను మల్యాల మండలంలో అక్టోబర్ 26 శనివారం రోజున నిర్వహిస్తున్నామని,మహాసభకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే,సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం,ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు చాడ గోవర్ధన్,వెన్న సురేష్ సమన్వయలు పాల్గొంటారని వివరించారు.కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ,బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.బీడీ పరిశ్రమలోని బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధానాలపై,యూనియన్ భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని.ప్రధానంగా బీడీ కార్మికులకు కనీస వేతనాలు,జీవో,బీడీ పరిశ్రమ విధించిన ఆంక్షలు, డేంజర్ గుర్తులను తొలగించాలని,జీఎస్టీ పనులను తగ్గించాలని, నెలకు 26 రోజుల పని కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ నుండి కార్మికు ర్యాలీ రాజీనామా అనంతరం చెల్లించే కనీస పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని,ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన బీడీ కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,సంక్షేమ దావకానలకు తగిన నిధులు కేటాయించి,ఇదివరకు ఇచ్చిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అన్ని వర్గాల కార్మికులకు సిబ్బందికి జీవన భృతి 4000 ఇవ్వాలన్నారు. కార్మికులకు గతంలో మాదిరిగా ప్రతినెల కూలీ డబ్బులు కంపెనీ ద్వారా చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న విశ్వనాథం ఎండి ముక్రం, గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లు అందిస్తున్న సేవలు చిరస్మయం.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి




**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**
ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని కోవిడ్ సమయంలో ఏఎన్ఎంలు, ఆశాలు అందించిన సేవలు మరువలేనివని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజున ఐఎంఏ హాల్ వరంగల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలకు రిజిస్టర్లను పంపిణీ చేశారు. ఏఎన్ఎంలు, ఆశాలు పని ఒత్తిడిని ప్రభుత్వం గుర్తించిందని ప్రజా ఆరోగ్యం కోసం పనిచేసే వారికి తాము ఎప్పుడు అండగా ఉంటామని ఇంకా బాధ్యతతో సమిష్టిగా పని చేస్తూ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఒక కుటుంబ సంక్షేమ కేంద్ర పరిధిలో 99 మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారని పని భారం ఉన్నప్పటికీ అన్నివేళలా ప్రజలకు అండగా ఉంటున్నారని అభినందించారు. ప్రజా ప్రభుత్వంలో, ప్రజారోగ్యంలో పనిచేసే వారికే ప్రత్యేక గుర్తింపు సమచిత స్థానాన్ని కల్పిస్తామన్నారు. ఎంతో గౌరవం ఉన్న ఏఎన్ఎంలు, ఆశాలు బాధ్యతయుతంగా పనిచేయాలని జీతాలు విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అలాగే ముఖ్యమంత్రి ప్రకటించబోతున్న ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన ఏఎన్ఎంలు, ఆశాలకు అవకాశం కల్పిస్తామన్నారు. శ్రీమతి మైముద తమ సమస్యలను, పని భారాన్ని ఎమ్మెల్యే కు వివరించి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ , డాక్టర్ కే లలితాదేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్ ప్రోగ్రాం అధికారి ఎన్ సి డి, డాక్టర్ నాగరాజు ప్రోగ్రాం అధికారి ఎం సి హెచ్, శ్రీ వి అశోక్ రెడ్డి , ఎల్ చంద్రశేఖర్ పట్టణ ఆరోగ్య కేంద్ర ఆశాలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్గట్పల్లి రోడ్డు మరమ్మతులను పట్టించుకోనని అధికారులు



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ఉట్కూర్**
విషయం (రోడ్డు గుంత వంపులు) మండలం ఉట్కూర్ గ్రామ ఎర్గట్పల్లి రోడ్డు మరమ్మతు ట్రాక్టర్ యూత్ ఎర్గట్పల్లి సొంత డబ్బులు వేసుకొని ఏడు నాగల తో దున్ని డోజర్ తో సాబు చేసిన యువకులు అధికారులు పట్టించుకోకపోతే ఉప సర్పంచ్ సంజప్ప యువకుడు చంద్రశేఖర్ భీమ కావాలా బుడ్డప్ప గుంతలి పెద్ద వెంకటప్ప బాలమోల నరేష్ కుమార్ చేయించడం జరిగింది

## రైతులు తమ సాయా పంటను కొనుగోలు కేంద్రం తెచ్చుకోవాలి



**అక్షరవిజేత,కంగ్టి :**
కంగ్టి మండలం లోని రైతులు తమ సొయా పంటను డిసిఎంస్ నాగల్గిద్దా పరది లోని ని ఆ మ్ సీ మనూర్ గోదాం నందు కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నారు, ఈ కేంద్ర ఇంచార్జ్ గా స్వప్నా, సిబ్బంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో సొయా పంటను గత వారం నుండి కొనుగోలు నిర్వహిస్తున్నారు, స్వప మేడం మాట్లాడు తు నాణ్యత ప్రమాణాలు పాటించి సొయా తేమ శాతం 10-నుండి 12%ఉండాలని రైతులకు కోరారు. ప్రభుత్వం మద్దత్తు ధర 4892 కేటాయించింద ని, రైతులు గతం లో తమ పంటను ఆన్లైన్ లో నమోదు చేసుకున్న పంటల వివరాలను చుచు కొని కొనుగోలు కేంద్రం వద్ద తమ సొయా తేమ శాతన్ని పరిక్సించి, తేదీల వారిగా టోకెన్ తీసుకోవాలని, ఎక్కరానికి, పది క్వింటల్ సొయా కొనుగోలు చేస్తుందని తెలిపారు.దళారులతో మోసపోకుండా ప్రభుత్వన్ని అమ్ముకొని లాభ పడాలి సూచించారు, కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు

## రైతులు పత్తిని సి. సి. ఐ. కు విక్రయించి మద్దతు ధర పొందాలి

# జిల్లా మార్కెటింగ్ అధికారి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
రైతులు పత్తిని జిల్లాలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలకు విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు నవంబర్ నెల మొదటి వారంలో జిల్లాలో సి. సి. ఐ. ఆధ్వర్యంలో జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే అవకాశం ఉందని రైతులు తమ పత్తి పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించి లబ్ధి పొందాలని తెలిపారు రైతులు తాము తీసుకువచ్చే పత్తిలో నిబంధనలు పాటించాలని, 8 నుండి 12 శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలని తెలిపారు రైతులు తమ పంటను దళారీలకు తక్కువ ధరకు విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి లబ్ధి పొందాలని తెలిపారు

## బజాజ్ ఫైనాన్స్ ఆఫీస్ వారి దౌర్జన్యం కస్టమర్ తో దురుసుగా మాట్లాడుతూ అసభ్యంగా ప్రవర్తించిన ఫైనాన్స్ ప్రొఫెషనల్ ఎస్కే మీరా.

**అక్షర విజేత ఖమ్మం :-**

ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఉన్నటువంటి బజాజ్ ఫైనాన్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీసుకు ఒక ప్రముఖ వ్యక్తి వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని గురించి అడుగుతున్న సందర్భంలో అక్కడ పనిచేస్తున్న బజాజ్ ఫైనాన్స్ ప్రొఫెషనల్ లోన్ డిపార్ట్మెంట్ కి చెందిన ఎగ్జిక్యూటివ్ ఎస్.కె మీర చాలా దురుసుగా అహంకారంగా అవమానపరిచేటట్టుగా ప్రవర్తించాడు . ఆఫీసుకు వెళితే సావదానంగా విని ప్రతిస్పందించాల్సినటువంటి ఎగ్జిక్యూటివ్ దానికి భిన్నంగా తన ఇష్టానుసారంగా భీభత్సంగా ఒక వీధి రౌడీ లాగా పోదాం పా పోలీస్ స్టేషన్ కి చూసుకుందాం మీ లెక్కెంత మీరంతా మీరేం చేస్తారో చేసుకోండి తదితర మాటలతో నానా రభస చేశాడు . లోన్ విషయంలో అక్కడ ఉన్నటువంటి సిబ్బంది తప్పుగా చేయటం వల్ల ఆ వ్యక్తికి లోను క్లియర్ కాకుండా 40000 రూపాయలు పెండింగ్ ఉండటంతో దానికి వడ్డీతో సహా ఒక రెండు మూడు నెలల నుంచి కట్ట వలసిందిగా అని మెసేజ్లు రూపంలో రావటం వల్ల ఆ వ్యక్తి అప్రమత్తమై నేను మొత్తం లోనుని క్లియర్ చేశాను కదా ? మళ్లీ ఈ మెసేజ్ ఎట్లా వచ్చింది అని అడగగా దానికి సమాధానం చెప్పాల్సింది పోయి నాకు సంబంధం లేదు మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి నేను మీకు లోన్ శాంక్షన్ చేయలేదు అసలు మీరు ఎవరో నాకు తెలియదు అని అన్నారు . ఇక చేసేది ఏమీ లేక ఆ వ్యక్తి డయల్ 100 కు ఫోన్ చేసి తనకు జరిగినటువంటి అవమానాన్ని చెప్పారు . అదే విధంగా మీడియా కి కూడా సమాచారాన్ని అందించాడు . సమాచారం తెలుసుకున్న పోలీసులు మీడియా ప్రతినిధులు కెమెరామాన్లు అందరూ వచ్చి సదరు వ్యక్తి తో మాట్లాడగా మొదట దుందుర్సగా ఉండి తరువాత తెలుసుకొని మీడియా పోలీసులని కొంచెం తగ్గి అయిందేదో



అయింది అని క్షమించండి అని చెప్పాడు . కాబట్టి ఇటువంటి ఆఫీసులు ప్రజల యొక్క లోను విషయాలను వారు సరిగా సమాధానం చెప్పకుండా దౌర్జన్యం చేసి నానా విధాలుగా బాధ పెడుతున్నారు . కస్టమర్ ని గౌరవించాల్సింది పోయి అవమానించి భయపెట్టి వీరు డ్యూటీని నిర్వర్తిస్తున్నారు . ఒక ఇది ఒక ప్రముఖ వ్యక్తికి జరిగింది . కాబట్టి మీడియా పోలీసులకి తెలియజేశారు . అదే ఒక సాధారణ వ్యక్తికి జరిగితే వారికి ఎవరూ తెలియదు కాబట్టి మీరు ఏమైనా చేస్తారు అనే భావన కలుగుతున్నది . ఆ ఆఫీసులో అసలు వాళ్లు ఆఫీసు వాళ్ళు లాగా లేరు వాళ్లు రౌడీ లాగా ఉన్నారు . కాబట్టి బజాజ్ ఫైనాన్స్ ఆఫీసు పనితీరు చాలా దారుణంగా ఉన్నది . ఇది ఈ విషయము ఒక ప్రముఖ వ్యక్తికి జరిగింది . కాబట్టి బయటపడ్డది .మరి తెలియకుండా ఎంతమందికి ఈ విధమైనటువంటి అవమానాలు చిత్కారాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయో తెలియదు కాబట్టి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరు . ప్రభుత్వము కూడా ప్రైవేటు ఫైనాన్స్ ఆఫీసులు దందాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు .

## తీగల కృష్ణారెడ్డికి తన ప్రతిమను చాక్ పీస్ తో తయారుచేసి బహుకరించిన కరుణాకర్ చారి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మైక్రో ఆర్టిస్ట్ కరుణాకర్ చారి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ప్రతిమను చాక్ పీస్ తో రూపొందించి శుక్రవారం ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి ప్రత్యేకంగా కరుణాకర్ చారిని అభినందించడం జరిగింది.



## వేధింపులు భరించలేక ఒకరి ఆత్మహత్య

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

రెబ్బేన మండల కేంద్రానికి చెందిన రామ్ టెంకి వెంకటేష్ 48 వేధింపులు భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు వివరాల్లోకి వెళితే రెబ్బేన మండల కేంద్రానికి చెందిన రామ్ టెంకి వెంకటేష్ ఒక ఫెర్టిలైజర్ షాపులో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు మంచిర్యాలకు చెందిన పుష్ప అనే సమీప బంధువు తో భూమి విషయమై పరిచయం ఏర్పడి తరచుగా మాట్లాడుకునేవాళ్లు ఈ పరిచయం అక్రమ సంబంధానికి దారితీసింది. ఈ విషయం వెంకటేష్ కుటుంబ సభ్యులకు తెలియడంతో పంచాయతీ పెట్టి మందలించడగా సదరు మహిళతో మాట్లాడడం మానేశాడు. అయినప్పటికీ సదరు మహిళ తరచుగా వెంకటేష్ కు ఫోన్లు చేస్తూ తనతో మాట్లాడకపోతే చనిపోతానని బెదిరించగా వెంకటేష్ ఫోన్లో మాట్లాడాడు ఫోన్లో మాట్లాడిన విషయం తెలుసుకున్న సదరు మహిళా తమ్ముడు ఆమె భర్త వెంకటేష్ ను బెదిరించి మానసికంగా ఇబ్బందులకు గురి చేశారు. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీన సదరు మహిళ వెంకటేష్ కు ఫోన్ చేసి మాట్లాడగా సదరు మహిళా భర్త మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంకటేష్ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ విషయమై ప్రతిరోజు వెంకటేష్ బాధపడుతూ మానసికంగా ఇబ్బంది పడుతూ ఉండగా వారి వేధింపులు తగ్గకపోవడంతో మనోవేదన చెందుతూ 24వ తేదీ రాత్రి పురుగుల మందు తాగి ఇంటి నుండి బయటకు వచ్చి వాంతులు చేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి నిల దీశారు వారి వేధింపులు భరించలేక పూల మందు తాగానని మరణ వాంగ్మూలం కూడా రాసానని వెంకటేష్ కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లాడు అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే వెంకటేష్ ను మంచిర్యాల అక్కడి నుండి కరీంనగర్ అక్కడి నుండి వరంగల్ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యలోని హుజురాబాద్ వద్ద వెంకటేష్ మృతి చెందాడు వెంకటేష్ భార్య రామ్ టెంకి విజయ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు రెబ్బేన ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత కన్నుమూత కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

జైనూరు మండలం మర్లవాయి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడీ నృత్య కళాకారుడు కనకరాజు అనారోగ్యంతో మృతి ఈనెల 26న శనివారం మధ్యాహ్నం మార్లవాయి గ్రామంలో ఆదివాసి సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించనున్న కుటుంబ సభ్యులు గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తూ నేర్పుతూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన కనకరాజుకు 2021లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో 2021 నవంబరు 9న అవార్డును ప్రధానం చేసిన కేంద్ర ప్రభుత్వం



## చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ ధన్వాడ చేనేత కార్మికులు




**అక్షర విజేత నారాయణపేట/**

ఎమ్మెల్యే చిట్టెంపర్ణికా రెడ్డి ఆదేశాలనుసారం నారాయణపేట లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చిట్టెంమాధవరెడ్డి మకాం సురేందర్ పేడుమూతి గోపి రంగయ్య రామచేంద్రి మరియు ధన్వాడ చేనేత సంఘం నాయకులు చేనేత కార్మికులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్,



**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

రామారం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కార్బన్ స్పోర్ట్స్ కేంద్రాన్ని శుక్రవారం రోజున ప్రారంభించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ...నేటి యాంత్రిక జీవనంలో క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు,శారీరక శ్రమ తగ్గుతున్న క్రమంలో క్రీడా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు స్పోర్ట్స్ క్లబ్ లు ఆట విడుపుగా, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయి,మనిషి జీవితంలో వ్యాయామము ఒక భాగం కావాలని సూచించారు,ఆటలు, వ్యాయామం చేసే వారు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు అనంతరం కార్బన్ స్పోర్ట్స్ సెంటర్ ను ఏర్పాటు చేసిన ప్రణయ్ ను అభినందించారు... షటిల్ ఆడారు,కార్యక్రమంలో నాయకులు చుంచు కృష్ణ, కాటాపూర్ రాజు, అరవింద్, రాజేష్, జే కే, చారి పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో గద్వాలకు పారా మెడికల్ కాలేజ్ మంజూరు

### - సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే



**అక్షర విజేత గద్వాల ప్రతినిధ:**

రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన పారా మెడికల్ కాలేజీలలో గద్వాలకు కూడ పారామెడికల్ కాలేజి ను ప్రకటించారు ఇందుకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తో చేసిన విజ్ఞప్తిని అంగీకరించి గద్వాల కు పారామెడికల్ కాలేజీని కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కి ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు కి గద్వాల నియోజకవర్గం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రెబ్బెన: విద్యార్థులకు బస్సు సౌకర్యం యధావిధిగా నడిపించాలి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**



ఆసిఫాబాద్ జిల్లా కేంద్ర డిపో నుండి రెబ్బెన మండలం నుండి గంగాపూర్ లక్ష్మిపూర్ పసిగాం వరదలాగూడ తుంగడ మాద వాయిగూడ వరకు మినీ బస్సు యధావిధిగా బస్సు నడిపించాలని గురువారం ఒక మీడియా ప్రకటనలో గంగాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముంజం వినోద్ కుమార్ ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షులు రమేష్ పలువురు కోరారు

## చట్టాలు తెలిసిన వారే తప్పు చేస్తే ఎలా....?

### కూతురు వయసు ఉన్న అమ్మాయిపై అత్యాచారయత్న చేసిన సీఐ

## మానవత్వం మరిచిన మృగాలు..

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

మైనర్ బాలికపై పోలీస్ ఇన్స్పెక్టర్ అత్యాచార యత్నం..ఖాజీపేట పోలీస్ స్టేషన్ లో పోక్సో కేసు నమోదు అయినట్లు ప్రకటన తెలిపారు,ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బాలికపై సీఐ అత్యాచార యత్నం,సీఐ చెర నుంచి తప్పించుకుని తల్లిదండ్రులకు విషయం చెప్పిన బాధిత బాలిక,బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో సీఐపై కేసు నమోదు

